క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బీఎన్

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మండలంలోని చీమలమర్రి గ్రామం వద్ద ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి బిఎన్ విజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, మండల సెక్రటరీ వేల్పుల శ్రీనివాసరావు, యడ్లపల్లి రామబ్రహ్మం, రావిపాటి రాంబాబు, రాష్ట్ర ఎస్సి సెల్ అధికార ప్రతినిధి అత్యాల ఏసేబు, ఆదాం, రాధాకృష్ణ మూర్తి, బొడ్డు రామారావు, పొన్నపల్లి శ్రీనివాసరావు, కొండయ్య, అజయ్, విజయ్ మరియు గ్రామ నాయకులు, గ్రామ తెలుగు యువత తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

భూసేకరణలో పెండింగ్ క్లెయిమ్‌లను పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : భూసేకరణ ప్రక్రియలో పెండింగ్ క్లెయిమ్‌లను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. జిల్లా నుంచి వెళ్తున్న రహదారులు, రైల్వే మార్గాల విస్తరణకు భూసేకరణ, నిర్వాసితులకు పరిహారం చెల్లింపులో పురోగతిపై సంబంధిత అధికారులతో మంగళవారం కలెక్టరేట్లోని స్పందన హాలులో ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. బెంగళూరు-కడప- విజయవాడ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే, 216, 565, 544(డి), 167(బి) జాతీయ రహదారులు, గూడూరు - విజయవాడ రైల్వే మార్గం ట్రిప్లింగ్, నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేమార్గ విస్తరణ, రాష్ట్ర రహదారులకు భూసేకరణపై చర్చించారు. ఈ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ట్రైనీ ఐ.పి.ఎస్. అధికారిణి అంకితా సురానా, డిఆర్ఓఆర్ శ్రీలత, ఒంగోలు, కనిగిరి ఆర్డిఓలు విశ్వేశ్వరరావు, విజయ్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఉమాదేవి, గ్లోరియా పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

విశాలాంధ్ర-తాళ్లూరు : దర్శి డిఎస్పి అశోక్‌వర్ధన్‌రెడ్డి మంగళవారం తాళ్లూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తతతఆయన పోలీస్ స్టేషన్ను పరిశీలించి, పరిసరాలను, స్టేషన్ నిర్వహిస్తున్న పనులను గురించి ఆరా తీశారు. అనంతరం స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు ఎస్సై బి ప్రేమకుమార్, ఏఎస్ఐ మోహన్‌రావు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న విద్యుత్ చార్జీలపై టీడీపీ నిరసన

విశాలాంధ్ర-తాళ్లూరు : నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో పెరుగుతున్న విద్యుత్ చార్జీలకు నిరసనగా మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబులరెడ్డి మాట్లాడుతూ నేటి రాష్ట్ర ప్రభుత్వ హయాంలో విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెరిగాయని, దీనివల్ల విద్యుత్ వినియోగదారులపై ఎక్కువ భారం పడుతుందని ఆయన తెలిపారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలో విద్యుత్ చార్జీలు పెరగలేదని ఆయన గుర్తు చేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచడంతోపాటు, అప్రకటిత విద్యుత్ కోతల వల్ల ప్రజలు తీవ్ర ఆపసోపాలకు గురవుతున్నారని, కష్టాలు ఎదుర్కొంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వ అనాలోచిత విధానం వల్ల విద్యుత్ సంక్షోభం ఏర్పడడమే కాకుండా చార్జీలు పెరగడం తీవ్ర కోతలు ఏర్పడడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు శాగం కొండారెడ్డి, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఎస్‌కే మీరా మొహిద్దిన్, మండల తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు పిన్నిక రమేష్, ఐ శ్రీనివాస్‌రెడ్డి, రాచకొండ వెంకట్రావు, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు చాట్ల దాని, బద్దుల శ్రీను, కోటిరెడ్డి, నాగార్జునరెడ్డి, నరసింహారెడ్డి, కనిశెట్టి రామ లక్ష్మయ్య, వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైలు కిందపడి వదిన, మరిది ఆత్మహత్య

విశాలాంధ్ర-కంభం : పెద్దారవీడు మండలం బద్వీడు గ్రామానికి చెందిన రాములమ్మ, శ్రీను సోమవారం రాత్రి ఇంటి నుంచి బయటకు వచ్చి కంభం మండలం సైదాపురం గ్రామ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆత్మహత్య గల కారణాలను రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అధిక విద్యుత్ చార్జీలు తగ్గిచాలంటూ ధర్నా

విశాలాంధ్ర-కంభం : ఆంధ్రప్రదేశ్‌లో విపరీతంగా పెరిగిన కరెంటు కోతలు విద్యుత్ చార్జీలు పెరిగినందున గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం కంభం మండలం తెలుగుదేశం పార్టీ చేపట్టింది. మంగళవారం విద్యుత్ చార్జీలను తగ్గించాలని విద్యుత్ కోతలు లేకుండా చూడాలని కంభం మండలవిద్యుత్ కేంద్రంలోని 133 కేవీ, 32 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. కంభం మండలం అధ్యక్షులు తోట వెంకట శ్రీనివాసరావు, మైనారిటీ కార్యదర్శి ఎస్టీర్ సయ్యద్. గౌస్, పాపిరెడ్డి, అనీస్ అహమ్మద్, ఖాదర్, ఆర్యపల్లి మల్లికార్జున్, షేక్ అత్తార్ హుస్సేన్ దాదా, చెన్ను రవి, సిరివెళ్ల. రవి, ఓబులురెడ్డి, ఓ.మాధవ భూపాల్, జూనియర్ గౌస్, అలవల ప్రసాద్, మురళి, రంగ స్వామి, ఓంకార్, షేక్. ఇబ్రహీం, ఖాసీం, షేక్ బషీర్, రవి, కోటి, నాగేంద్ర పాల్గొన్నారు.

విద్యుత్ కోతలను అరికట్టండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : విద్యుత్ కోతలను చార్జీలను తగ్గించాలని తెలుగుదేశం మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వెలిగండ్ల విద్యుత్ కార్యాలయం వద్ద టీడీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. విద్యుత్ కోతలతో పాటు ప్రజలపైన విద్యుత్ చార్జీలను మోపి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఉన్నారు. నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలను సంక్షేమం అంటూ మోసగిస్తూ ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురి చేస్తూ మాది గొప్పల ప్రభుత్వమని చెప్పుతో అబద్ధాలు చెబుతున్న వైయస్సార్ పార్టీకి జగన్మోహన్‌రెడ్డికి చరమగీతం పాడే రోజు దగ్గరుందన్నారు.

'నాడు-నేడు' పనులు వేగంగా పూర్తిచేయాలి

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : పాఠశాలల్లో నాడు-నేడు పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి మండల స్థాయి అధికారులతో పలు అభివృద్ధి కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ నాడు - నేడు పనులకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను జూన్ 12 లోపు పూర్తి చేయాలని చెప్పారు. మండల ఇంజినీర్లు, ఎం.ఈ.ఓ.లు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించాలని కలెక్టర్ చెప్పారు. మురికి కాల్వలలో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. ఫ్రైడే -డ్రైడే కార్య క్రమంలో భాగంగా నెలలో మొదటి, మూడవ శుక్రవారాలలో వీళ్ల ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. ఎస్.డబ్ల్యు.పి.సి. షెడ్లులలో వర్మీ పిట్స్ ఎన్ని ఉన్నాయో వాటి వివరాలను అప్లోడ్ చేయాలని ఆయన అన్నారు. సచివాలయ సిబ్బందికి సంబంధించిన ప్రొబేషన్ డిక్లరేషన్ ప్రతిపాదనలను వెంటనే పంపించాలన్నారు. సచివాలయ సిబ్బంది ఉదయం, సాయంత్రం బయోమెట్రిక్ హాజరు కచ్చితంగా వేయాలని కలెక్టర్ చెప్పారు. సర్వీసులకు సంబంధించిన నగదును ఎప్పటికప్పుడు వై.సి పూర్తి ప్రభుత్వానికి జమ చేయాలన్నారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఈకె చేయాలన్నారు. ఆయుష్మాన్ భారత్కు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఉపాధి హామీ పథకంలో ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని చెప్పారు. ఐ.సి.డి.ఎస్., వైద్య ఆరోగ్య శాఖ, హౌసింగ్, తదితర అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఓ. వెంకటేశ్వర్లు, డి.పి.ఓ. నారాయణరెడ్డి, డ్వామా పి.డి శీనారెడ్డి, డి.ఆర్.డి.ఏ. పి.డి. బాబూరావు, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. మర్దన్ అలీ, డి.ఈ.ఓ. రమేష్, జి.ఎస్.డబ్ల్యు.ఎస్. అధికారిణి ఉషారాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గ్లోరియా, తదితర అధికారులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : రాష్ట్రప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని టిడిపి మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన పుల్లలచెరువులోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద టిడిపి నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పయ్యావుల ప్రసాద్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అనేకసార్లు విద్యుత్ చార్జీలు పెంచి వినియోగదారులపై భారం మోపిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అవినీతికి నిదర్శనమే విద్యుత్ మోటార్లకు మీటర్లుపెట్టడమని ఆయన ఆరోపించారు. అవినాష్‌రెడ్డి బినామీ కంపెనీ షిర్డీ సాయి ఎలక్ట్రికల్ వద్ద 60 వేలు ఉన్న ట్రాన్స్ ఫారాలను 1.30 లక్షలకు ఎందుకు కొంటున్నారని ఆయన ప్రశ్నించారు. నాసిరకం పరికారాలవల్లే బ్రేక్ డౌన్లు అవుతున్నాయన్నారు. అప్రకటిత విద్యుత్ కోతల తో ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో నిత్యావసర ధరలు పెరగడంతోసామాన్య మానవుడు కొని తిన లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పెంచిన విద్యుత్ ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జీవి భాస్కరరావు,పట్టణ అధ్యక్షుడు కుడుముల. లాలయ్య,మాజీ సర్పంచ్ వేముల కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి కాయకోకుల ఇదెమ్మ, కాయకోకుల ఎల్లయ్య, మండలపు కృష్ణారావు, పాతకోటి రామిరెడ్డి, ఆవుల వెంకటేశ్వరరెడ్డి, పసుపులేటి.కళ్యాణ్, బడిపాటి టైటాన్, వేముల నాగరాజు, జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ తక్షణ సహాయ చెక్కును అందచేసిన సర్పంచ్ వరాలు

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక ఎస్సీ కాలనీలో నివసిస్తున్న పులుకూరి ప్రసాద్ భార్య అయిన పులుకూరి దివ్యకు తక్షణ సహాయం కింద వైయస్సార్ భీమా 10 వేల రూపాయలు చెక్కును సర్పంచ్ పల్లెపోగు వరాలు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ నిమ్మల శ్రీధర్‌రెడ్డి తక్షణ సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ బీమా పథకం కింద నమోదు చేసుకోవడం వల్ల ప్రమాదవశాత్తు లేదంటే సహజ మరణం పొందితే బీమా లభిస్తుంది. 18 నుంచి 50 ఏళ్ల వ్యక్తి సహజంగా మరణిస్తే అప్పుడు వారి కుటుంబానికి రూ. లక్ష చెల్లిస్తారన్నారు. అలాగే 18 నుంచి 70 ఏళ్ల వయసులో ఉన్న వారు ప్రమాదంలో మరణిం చినా లేదంటే అంగవైకల్యం సంభవించినా రూ.5 లక్షల వరకు ప్రభుత్వం నుండి భీమా మొత్తం బ్యాంక్ అకౌంట్లలో నేరుగా జమ అవుతుం దన్నారు. బీమా క్లెయిమ్ చేసిన 15 రోజుల్లోగా డబ్బులు వస్తాయని లబ్ధిదారుడి కుటుంబానికి తక్షణ ఉపశ మనం కింద ప్రస్తుతం రూ.10 వేలు ఆర్థిక సాయం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె వరాహాలు, సచివాలయ వెల్ఫేర్ అధికారి శ్రీధర్‌రెడ్డి, లబ్ధిదారులు దివ్య, వాలంటీర్ రవితేజ పాల్గొన్నారు.

తల్లిదండ్రుల చెంతకు తప్పిపోయిన బాలుడు

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం లంకోజిపల్లి గ్రామానికి చెందిన కత్తి ఆంజనేయులు అతని భార్య శ్రీలత దర్శి టౌన్‌కి ఇంట్లో సామాన్లు కొనేందుకు తన మూడున్నర సంవత్సరాల కొడుకు కత్తి నాగశౌర్యతో పాటు వచ్చి ఫ్యాన్సీ షాపులో వస్తువులు కొంటుండగా మూడున్నర సంవత్సరాల బాబు నాగశౌర్య తప్పిపోయాడు. కనిపించని కుమారుడి ఆచూకీ కోసం కత్తి ఆంజనేయులు వెతికించాడు. కుమారుడు కనిపించక పోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసాడు. దర్శి ఎస్ఐ మూడు టీములు ఏర్పాటుచేసి వెంటనే తప్పిపోయిన నాగశౌర్య గురించి వెతికించి నాగశౌర్య ఆచూకీ కనుగొన్నారు. వెంటనే తల్లిదండ్రుల చెంతకు బాలుడిని చేర్చడంతో తల్లిదండ్రుల కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్ఐ రామకృష్ణను పలువురు అభినందించారు.

రాధా తల్లిదండ్రులకు భరోసా

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని జిల్లాలపాడు గ్రామానికి చెందిన రాధా తల్లిదండ్రులను కనిగిరి శాసనసభ్యులు భుర్ర మధుసూదన్ యాదవ్ పరామర్శించి భరోసా కల్పించారు. మంగళవారం మండలంలోని జిల్లాల పాడులో బుర్ర మధుసూదన్ యాదవ్ రాధా తల్లిదండ్రులను పరామర్శించారు. ఈ నెల 17వ తేదీ రాధా భర్త హత్య చేసిన సంఘటనను పార్టీ వర్గాల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే ఆ కుటుంబానికి ధైర్యం కల్పించే ప్రయత్నం చేశారు. ఇటువంటి సంఘటన ఏ కుటుంబంలో జరగరాదని ఆ తల్లిదండ్రులకు అండగా ఉంటామని తెలిపారు. నాగూర్ యాదవ్, జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, సింగిల్ విండో కాకర్ల వెంకటేశ్వర్లు, మండల సచివాలయ కన్వీనర్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పోల్లా సుబ్రమణ్యం, జాల్లపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, వెలిగండ్ల సర్పంచి తాతపూడి సురేష్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి గంజి రవీంద్రారెడ్డి, హుస్సేన్ పురం ఎంపీటీసీ జనార్ధన్‌రెడ్డి, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాలను పరిశీలించిన డీవైఈఓ

విశాలాంధ్ర-కంభం : స్థానిక గురుకుల పాఠశాలలోని జేవీకె-4 స్టాక్ పాయింటును మార్కాపురం ఉప విద్యా శాఖాధికారి ఎ.చంద్రమౌళీశ్వర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జగనన్న విద్యా కానుకల నిల్వ కేంద్రంలోని పాఠ్య పుస్తకాల సంఖ్య, భద్రత ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాలలు పునః ప్రారంభించే నాటికి ముందుగానే జగనన్న విద్యా కానుకల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం సిఆర్పీలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి పర్యవేక్షణకు సంభందించిన పలు అంశాలపై చర్చించారు. నూతన విద్యా సంవత్సరంలో ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలనీ, పర్యవేక్షణ సందర్భంగా పాఠశాలల్లో పరిశీలించిన అన్ని అంశాలను ఏజీఆర్‌లో నమోదు చేయాలనీ అన్నారు. బడి బయటి పిల్లల గుర్తింపు మరియు నమోదు కార్యక్రమాన్ని నిబద్ధతతో నిర్వహించాలని, అకడమిక్ అంశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి మల్యాద్రి, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది, సిఆర్పీలు మురళీమోహన్, రామలింగయ్య, రవీంద్ర నాయక్, బాబూరావు, శైలజ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయానికి నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్ర ప్రభుత్వం ప్రకాశం జిల్లాకు కేటాయించిన ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంకు నిధులు కేటాయించాలని కోరుతూ "జగనన్నకు చెబుదాం " కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి జెఏసి రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ అధ్వర్యంలో ఒంగోలు పట్టణం నందు గల ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం కేంద్రంలో చేపట్టిన కార్యక్రమంలో పలువురు విద్యార్థి జెఏసి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా 1902 నంబర్‌కు చరవాణి ద్వారా విద్యార్థి నాయకులు మాట్లాడారు. ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంకి నిధులు మంజూరు, ప్రొఫెసర్ల నియామకం వంటి వాటిపై పిర్యాదు చేశారు.అనంతరం రాయపాటి జగదీష్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాకు కేటాయించిన ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంకి నిధులు మంజూరు చేయడంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని ఆరోపించారు. జిల్లాకు విశ్వ విద్యాలయం కేటాయించి నెలలు గడుస్తున్నా నిధులు రాకపోవడం భాదకరమని అన్నారు.

జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని విశ్వ విద్యాలయంకు నిధులు వచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లాలోని ప్రజాప్రతినిధులు ఇళ్ళ వద్ద జగనన్నకు చెబుదాం కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు కరుణాకర్, జిల్లా నాయకులు చిక్కాల కిరణ్ కుమార్, అవినాష్, అరుణ్ కుమార్, నాగేశ్వర రావు, దిలీప పాల్గొన్నారు.

20న పాండురంగారావు స్థూపం ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు : శ్రీకాకుళం సాయుధ పోరాట యోధుడు,సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకుడు టీ పాండురంగారావు స్థూప ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఈ నెల 29వ సింగరాయకొండ నిర్వహిస్తున్నట్లు సీపీఐ ఏం.ఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా ఒంగోలు లోని స్థానిక శర్మ కళాశాల వద్ద గలా మాదాల నారాయణస్వామి భవనంలో నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థూప ఆవిష్కరణ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి కార్యక్రమ వివరాలు వెల్లడించారు.అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సాయుధ పోరాట యోధుడు పాండు రంగారావు చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.ఆయన జ్ఞాపకార్థం కొండపి నియోజక వర్గం సింగరాయ కొండ నందు స్థూపాన్ని ఆవిష్కరణ చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు జాలన్న, రాష్ట్ర కార్యదర్శి దాసరి అంజయ్య, పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ రాజశేఖర్, పి ఓ డబ్ల్యు ప్రకాశం జిల్లా నాయకురాలు అమ్మాజీ, పి వై ఎల్ నాయకులు రామ్మోహన్ రెడ్డి, పి ఓ డబ్ల్యు ప్రకాశం జిల్లా నాయకులు వేణు, రవీంద్ర పాల్గొన్నారు.

ఏఎస్ఐ హసన్ సాహెబ్ గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర-కొనకనమెట్ల : కొనకనమిట్ల మండల పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్‌కె హసన్ సాహెబ్ 59 గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం రాత్రి ఒకసారిగా చాతిలో నొప్పి రావడంతో పొదిలిలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఈయన గతంలో కూడా కొనకనమెట్ల పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా కూడా పనిచేశారు. ఈయనకు భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. హసన్ సాహెబ్ భౌతికాయాన్ని అంత్యక్రియలు నిమిత్తం ఆయన స్వగృహమైన జై పంగులూరు తరలించారు.

రేషనలైజేషన్ పాయింట్లు అందరికీ ఇవ్వాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ప్రస్తుతం జరగనున్న ఉపాధ్యాయుల బదిలీల్లో విల్లింగ్ ఇచ్చిన సీనియర్ ఉపాధ్యాయులకు కూడా రేషనలైజేషన్ పాయింట్లు ఇవ్వాలని అలాగే రేషనలైజేషన్‌లో పోస్ట్ కోల్పోయిన ఉపాధ్యాయులం దరికీ పాత స్టేషన్ పాయింట్స్ ఇవ్వాలని ఏపీటీఎఫ్ సీఎస్‌పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు, జెయస్ ఆనంద్, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. యూపీ స్కూల్స్‌లో నలుగురు స్కూల్ అసిస్టెంట్‌లను కొనసాగించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులను కొనసాగించాలని, 3,4,5 తరగతుల మెర్జింగ్‌ను రద్దు చేయాలని వారు కోరారు.

విద్యుత్ చార్జీల పెంపుపై బైఠాయించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-కనిగిరి : కరెంట్ కోతలు-విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ మంగళవారం కనిగిరిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి కరెంట్ కోతలుపై ప్లకార్డులతో బైకు ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట బైఠాయించి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ తాడేపల్లి ప్యాలెస్ ముడుపుల కోసమే విద్యుత్ చార్జీలు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంటు కోతలు పోవాలంటే జగన్‌రెడ్డి దిగిపోవాలని డిమాండ్ చేశారు. కరెంటు చార్జీల పెంపుతో పేద, మధ్యతరగతి ప్రజలకు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ కార్యాలయంలో ఎక్సిక్యూటివ్ ఇంజినీర్ మల్లెల నాగేశ్వర రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి తెలుగు వివిధ నాయకులు షేక్ ఫిరోజ్, తిరుపాలు, భారే మామ్, షేక్ ఫరుక్, తమ్మినేని సురేందర్‌రెడ్డి, షేక్ ఖాదర్ ఇతర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని సీతారాంపురం గ్రామం నందు విద్యుత్ సబ్ స్టేషన్ నందు కనిగిరి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామ తెలుగుదేశంపార్టీ అధ్యక్షలు సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, మండల పార్టీ అధ్యక్షలు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, కందుల వెంకట సుబ్బారెడ్డి గాయం రామిరెడ్డి,చీకటి వెంకట సుబ్బయ్య, కోటపాటి శేషయ్యలు పాల్గొని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ జగన్‌రెడ్డి లూటీ, అవినీతి కారణంగా విద్యుత్ వినియోగదారులపై రూ.57,188 కోట్ల భారాలు మోపారన్నారు. అలానే క్విడ్ ప్రోకోలకు ప్రభుత్వ విద్యుత్ సంస్థల్లో వాటి సామర్థ్యం మేరకు ఎందుకు విద్యుత్ ఉత్పత్తి చేయడంలేదన్నారు. జగన్ బినామీ ప్రవేటు విద్యుత్ సంస్థల వద్ద కమీషన్లకు అధిక రేట్లకు విద్యుత్ కమీషన్ల కోసం కృత్రిక కొరత సృష్టిస్తూ బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు రూ.12 వేల కోట్లకుపైగా ఖర్చు చేశారన్నారు. అలానే అవినాష్‌రెడ్డి బినామీ కంపెనీ షిర్డీ సాయి ఎలక్ట్రికల్ వద్ద రూ.60వేలు ధర ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌కు రూ.1.30 లక్షలకు ఎందుకు కొంటున్నారన్నారు. మండల ప్రధానకార్యదర్శి మురహరి నరసయ్య మాట్లాడుతూ నాసిరకం పరికరాల వల్లే థర్మల్ ప్లాంట్లలో విద్యుత్ బ్రేక్ డౌన్లు- సాంకేతిక లోపంగా కలరింగ్ కూకట్ పల్లిలో 11 ఎకరాలు హిందుజా నుండి కొట్టేసి క్విడ్ ప్రోకోగా వారికి 2,800 కోట్లు ఇస్తున్నారన్నారు.స్మార్ట్ మీటర్లలో రూ.18 వేలు విలువ గల దాన్ని రూ.30 వేలకు కొనుగోలు చేస్తూ ఖర్చు చేయబోయే రూ.31 వేల కోట్లలో రూ.12 వేల కోట్లు కమీషన్ కొట్టేస్తున్నారన్నారు. ఈ భారాలు విద్యుత్ వినియోగదారులపై చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు గంగిరెడ్డి రమేష్‌రెడ్డి, రామలింగారెడ్డి,శ్యామల పుల్లారెడ్డి,యలనాటి చిన్న కోటయ్య, అంద్రా కనకరాజు, కే అచ్చయ్య, ఆచారి, తాతిరెడ్డి తిరుపతిరెడ్డి, మల్లెబోయిన పెద్దన్న, కుందురు వెంకటేశ్వరరెడ్డి, బాషా, సానికొమ్ము సుబ్బయ్య, మరియు బాబు, సీతారాంపురం తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ ఎక్కడా..?

మాజీ మహిళా కమిషన్ మెంబర్ తమ్మిశెట్టి రమాదేవి

విశాలాంధ్ర-ఒంగోలు : ఇటీవల కాలంలో గృహ వేధింపులు పెరిగిపోయాయి స్త్రీలకు రక్షణ లేకుండా పోయిందని ఎక్స్ మహిళా కమిషన్ నెంబర్, మహిళాభ్యుదయ సమితి డైరెక్టర్ తమ్మిశెట్టి రమాదేవి అన్నారు. ఆదివారం రాత్రి పురిమెట్ల గ్రామానికి సంబంధించిన రఘురాజు పెద్ద కుమారి ల కుమార్తె మరియు బయట మంజులూరు వాస్తవ్యులైన అబ్రహం రాములమ్మల కోడలు అయిన సందేపోవు మేరీ రేచల ఉరివేసుకొని చనిపోయిందని అమే అత్తా మామ తెలిపారు. కానీ ఆమె తల్లిదండ్రులు బంధువులు అది ఆత్మహత్య కాదని కట్నం తేలేదని వేధించి ఉరివేసి చంపారని ఆరోపించారు .ఆదివారం ఆమె చనిపోగా ఇంతవరకు బాడీని పోస్టార్టం చేయకపోవడం, అలాగే సరైన కేసు నమోదు కాకపోవటం పట్ల వారి బంధువులు ఆందోళన చెంది సమితి రాష్ట్ర అధ్యక్షురాలు తేళ్ళ అరుణకి సమాచారం అందించడం జరిగింది. ఆమె సలహా మేరకు తమ్మిశెట్టి రమాదేవి సిహెచ్ కనకదుర్గ పోస్టుమార్టం వద్దకు వెళ్లి అక్కడబాధితురాలు బంధువులతో, ఇన్చార్జి డిఎస్పితో మాట్లాడి తప్పనిసరిగా ఇది హత్య కేసు కింద నమోదు కావాలని ఆ అమ్మాయికి బాధితులకు న్యాయం జరగాలని నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వారి బంధువులను పరామర్శించి ఓదార్చి వచ్చారు. చనిపోయిన రేచల్కు మూడు సంవత్సరాల కుమార్తె సంవత్సరంలోపు కుమారుడు ఉన్నారు.. వారికి కూడా న్యాయం చేయాలని కోరారు.

విద్యుత్ చార్జీల పెంపునకు నిరసన

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : రాష్ట్రంలో విపరీతంగా పెరిగిన కరెంట్ కోతలు మరియు విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంజర్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు ఆదేశాలు మేరకు పెద్దదోర్నాల మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు యేర్వ మల్లికార్జునరెడ్డి అధ్వర్యములో మండలం లోని 133/32కెవి సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేక్ మాబు, బట్టు సుధాకర్‌రెడ్డి, రావి క్రింది సుబ్బరత్నం దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య దేసు నాగేంద్రబాబు షేక్ ఇస్మాయిల్, షేక్ సమ్మద్, పఠాన్ ఖన్, షేక్ రఫీ, కడిమెట్ల శ్రీనివాస యాదవ్, షేక్ నజీర్ భాష, సుబ్బరాయుడు, నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

ఇజ్రాయేల్ మృతికి మంత్రి సంతాపం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండల వైఎస్ఆర్సీపీ సచివాలయ కన్వీనర్ ఇజ్రాయేల్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఇజ్రాయేల్ భౌతికయాని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబం సభ్యులకు ధైర్యం చెప్పారు. అలాగే మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి, మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అబ్దుల్ మజీద్, దోర్నాల వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరంలో నీతి కథలు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరులోని ప్రభుత్వ గ్రంథాలయము నందు మంగళవారం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిం చినట్లు గ్రంథపాలకురాలు వి విజయకుమారి తెలిపారు. నీతి కథలు చెప్పడం, ఇంగ్లీష్ డిక్టేషన్, డ్రాయింగ్, ఆటలు, పాటలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా తెలుగు చదవడం, రాయడం నేర్పించినట్లు ఆమె తెలిపారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో 25 మంది బాలబాలికలు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ మ్యాథమెటిక్స్ క్యారమ్స్ చెస్ స్కిల్ డెవలప్మెంట్ గురించి అవగాహన చేయడం జరిగినది. ఈ కార్య క్రమంలో టి వెంకట్ మరియు చిట్యాల రమణారెడ్డి విద్యార్థిని విద్యార్థులకు చెప్పడం నేర్పించడం జరిగినది. గ్రంథ పాలకుడు వై వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థిని విద్యార్థులు ఎక్కువ మంది పాల్గొనాలని, వారి తల్లిదండ్రులు సహకరించి, ఈ కార్యక్రమాన్ని జూన్ 11 వరకు నిర్వహించే శిబిరానికి విద్యార్థిని విద్యార్థులను పంపించాలని కోరారు.

విద్యుత్ చార్జీల పెంపుపై టీడీపీ నిరసన

విశాలాంధ్ర-పామూరు : విద్యుత్ ఛార్జీలు పెంచడం, విద్యుత్ కోతలకు నిరసనగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగముగా మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన చేపట్టి అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత నాయకులు లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోరబోయిన గంగరాజు యాదవ్, యారవ ప్రసాద్‌రెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు షేక్ కాజా రంతుల్లా, తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, వాడి రామారావు, ఉప్పలపాటి హరిబాబు, మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటిరెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు (పెట్రోల్ బంక్) పాల్గొన్నారు.

దళితుల అభివృద్ధికి సహకరించాలి

విశాలాంధ్ర-పామూరు : ప్రకాశం జిల్లా పరిశ్రమల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్‌ని యస్సి,యస్ టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి మంగళవారం మర్యాదపూర్వకముగా కలిసింది. జగనన్న బడుగు వికాసం పథకం కింద యూనిట్ లు మంజూరు చేసి దళితుల అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గూడూరి వినోద్, మాదిగ ఉద్యోగుల సమాఖ్య మండల అధ్యక్షులు రాచూరి ఏలియా, పోతల రమేష్ , పాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలుతో ప్రజలు లబ్ధి పొందారని దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు మంగళవారం దర్శి నగర పంచాయతీ పరిధిలోని ఒకటి రెండు వార్డుల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటి పర్యటన చేశారు ఈ సందర్భంగా ప్రభుత్వం నుండి వారికి అందిన సంక్షేమ ఫలాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలు కచ్చితంగా కుల మతాలకతీతంగా సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేనిని అన్నారు వార్డులో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పంచాయతీ కమిషనర్ మహేశ్వరరావు తో సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం స్థానిక వైసీపీ కార్యాలయంలో జగనన్న పాలన నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ కార్యకర్తలు నాయకులు సమక్షంలో కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దరిశి కురిచేడు ముండ్లమూరు ఎంపీపీలు రాష్ట్ర బ్యూటిఫికేషన్ చైర్మన్ కుమితంగిరెడ్డి మాజీ ఎయిమ్స్ చైర్మన్ కౌన్సిలర్ మోహన్ రెడ్డి సింగల్ విండో అధ్యక్షులు వేమిరెడ్డి చెన్నారెడ్డి ఏఎంసీ చైర్మన్ వైవి సుబ్బయ్య శోభన్‌బాబు వెంకటేష్‌రెడ్డి గోను నారాయణరెడ్డి పలువురు వైసీపీ నాయ కులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలతో రైతుల ఇబ్బందులు

టీడీపీ మండల అధ్యక్షులు కూరపాటి

విశాలాంధ్ర-ముండ్లమూరు : వేళా పాల లేని విద్యుత్ కోతలతో మండల ప్రజలు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూరపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం కరెంటు కోతల విషయంలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఉండడంతో రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ ఇష్టానుసారంగా విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపిందన్నారు. వైకాపా ప్రభుత్వంలో విద్యుత్తు సరఫరా లేక గ్రామాలు అంధకారంలో ఉంటున్నాయి అన్నారు. రాబోయే ఎన్నికల్లో తేదాపా గెలిస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గించడంతోపాటు, 24 గంటలు కరెంట్ పోకుండా విద్యుత్ ను అందిస్తామన్నారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని విద్యుత్ సబ్‌స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్ మణికంఠకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు మేదరమెట్ల వెంకటరావు. మండల టిడిపి మాజీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసిలు వరగాని పౌలు, కొక్కెర నాగరాజు, సర్పంచి కూరపాటి మహేశ్వరి నారాయణస్వామి, గుజ్జుల ఆదెమ్మ సుబ్బారెడ్డి, సర్పంచి ఇందూరు పిచ్చిరెడ్డి, గుద్దేటి నారాయణరెడ్డి, తాతపూడి తెల్లయ్య, గంగినేని శేషగిరిరావు, కాటూరి గురవయ్య, మేదరమెట్ల రాంబాబు, మేడికొండ రామాంజ నేయులు, తదితరులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని 33 కెవి విద్యుత్ లైన్ ధ్వంసం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని ఉల్లగల్లు నుండి చింతలపూడి వెళ్లే రోడ్డు వద్ద ఉన్న 33 కెవి విద్యుత్ స్తంభాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో స్తంభంతోపాటు వైర్లు ఇన్సులేటర్లు ధ్వంసం అయ్యాయని విద్యుత్ ఏఇ జె. భూరాజు తెలిపారు. దర్శి అద్దంకి ప్రధాన రహదారిలో చింతలపూడి వెళ్లే రోడ్డు వెంబడి ఉన్న కరెంటు స్తంభాన్ని సోమవారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొన్నది. దర్శి నుండి 33 కేవీ విద్యుత్ లైన్ ముండ్లమూరు విద్యుత్ సబ్‌స్టేషన్ ఫీడర్ కు సరఫరా నిలిచి పోయింది. దీంతో పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచి పోవడంతో విద్యుత్ సిబ్బంది లైన్లో పరిశీలిస్తూ ఉండగా ఉల్లగల్లు వద్ద తీగలు తెగిపోయి ఇన్సులేటర్లు పగిలిపోయి కనిపించాయి. దీంతో విద్యుత్ సిబ్బంది మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధించారు. విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా స్థాయి అవార్డుకు ఎంపికైన టంగుటూరు ప్రభుత్వ కళాశాల విద్యార్థిని

విశాలాంధ్ర-టంగుటూరు : జిల్లా స్థాయి అవార్డుకు శ్రీ పోతుల చెంచయ్య మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల టంగుటూరు విద్యార్థిని ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి నారాయణరావు తెలియజేసారు. జిల్లా స్థాయిలో జరగనున్న జగనన్న ఆణిముత్యాలు అవార్డుకు యస్.స్పందన ఎంపికైయ్యారు. శ్రీ పోతుల చెంచయ్య మెమోరియల్ ప్రభుత్వ కళాశాల టంగుటూరులో సీనియర్ బైపీసీలో 972/1000 మార్కులతో జిల్లా ప్రథమ ర్యాంక్ సాధించింది. విద్యాశాఖ అధికారులు యస్.స్పందనను ఈ నెల 27వ తేదీన జరగబోయే కార్యక్రమంలో అవార్డు తో పాటు, 50 వేల రూపాయల నగదును అందజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి అవార్డుకు ఎంపికైన స్పందనను ప్రిన్సిపాల్, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు చిడిపోతు వెంకటేశ్వర్లు, ఉన్నం వెంకటసుబ్బయ్య, కారుమంచి సుబ్బారావు అభినందనలు తెలియజేసారు.

బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశానికి తరలివెళ్లిన నాయకులు

విశాలాంధ్ర-గిద్దలూరు : బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీ బ్రహ్మేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో అసెంబ్లీ పరిధిలోని ఆరు మండలాల బీజేపీ నాయకులు జిల్లా కార్యవర్గ మీటింగ్ పొదిలిలో జరిగే సమావేశంకు బయలుదేరి వెళ్ళడం జరిగింది. ఈ సమావేశానికి గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు బావానాసి వెంకట రామాంజ నేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ ఉపాధ్యక్షుడు ముప్పూరి శ్రీనివాసులు,సీనియర్ నాయకులు రమణరావు, జిల్లా ట్రెజరీ కాసులు, గిద్దలూరు రూరల్ బీజేపీ అధ్యక్షుడు కె తిరుపాల్‌రెడ్డి, వారిపేట మండల బీజేపీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, కొమరోలు మండల బీజేపీ అధ్యక్షుడు వెంకట రామిరెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టేమాల్ల పుల్లయ్య, జిల్లా మేధో కమిటీ మెంబర్ మల్లారెడ్డి, నియోజక వర్గ మీడియా ఇంఛార్జి వెంకటేశ్వరరావు, గిద్దలూరు పట్టణ కార్యదర్శి కొప్పరపు నాగేశ్వరరావు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

జర్నలిస్టు పిల్లలకు ఉచిత నోట్ పుస్తకాలు పంపిణీ

ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ వెల్లడి

విశాలాంధ్ర-ఒంగోలు : త్వరలో ఒంగోలు నగరంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టు పిల్లలకు ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజిస్టర్డ్) ఆధ్వర్యంలో ఉచిత నోట్ పుస్తకాలు ఇవ్వనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్య దర్శులు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. త్వరలో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్య ంలో 5వ తరగతి నుండి 10వ తరగతి లోపు చదివే విద్యార్థినీ, విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందచేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలి పారు. ఈ అవకాశాన్ని ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టు పిల్లలు సద్వి ని యోగం చేసుకోవాల్సిందిగా కోరారు. పూర్తి వివరాలకు 944092 5092, 9182095153 నంబర్లను సంప్రదించగలరు. ఈనెల 31 వ తేదీ లోపు పై చూపించిన సెల్ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి, పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా సహృదయంతో విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండల రథసారథి ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు యాదవ్ ఆదేశాలతో కోవిలం పాడు గ్రామ పంచాయతీలోని విద్యుత్ సరఫరాలో లో ఓల్టేజ్ మరియు కేబుల్ సమస్యను విద్యుత్ అధికారులు సర్పంచ్ బుజ్జి బ్రదర్స్ కోరిన వెంటనే స్పందించి వైఎస్సార్ విగ్రహం నుండి మాజిద్ వరకు పూర్తిగా కొత్త కేబుల్ వేర్పాటు చేసిన సమ్మర్‌లో విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. సమ్మర్‌లో ఎండలు ఎక్కువగా ఉండటంతో ఓల్టేజ్ సమస్య పూర్తిగా లేకుండా చేసేందకు గాను ఇంకో నూతన ట్రాన్స్ఫర్ కూడా ఏర్పాటు చేసి కాలని వాసులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. ఇప్పటికే గ్రామ పంచాయతీ లోని శీలంవారి పల్లెలో మిట్ట పాలెంలో కోవిలం పాడులో విద్యుత్ గత కొన్నేళ్లుగా పెండిగ్‌లో ఉన్న సమస్యలను అనేక మార్పు లు చేయడం జరిగింది. సచివాలయం కన్వీనర్ బలభద్ర జాన్ బాబు, వైఎస్సార్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కురకుల అంకయ్య యాదవ్, గఫూర్ పాల్గొన్నారు.

నిరుపేద మహిళ అంత్యక్రియలకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-చీమకుర్తి : పట్టణంలోని నెహ్రూ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న చేనేత వృత్తిదారు కుటుంబానికి చెందిన అనుముల కోటేశ్వ రమ్మ నిరుపేద వృద్ధమహిళ అనారోగ్యంతో మృతి చెందినది. నిరు పేద అయిన ఆమె అంత్య క్రియల నిమిత్తం ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చీమకుర్తి పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి ప్రకాశం జిల్లా చేనేత భాగం అధ్యక్షులు సోమా యానాదిశెట్టి, 6వ వార్డు కౌన్సిలర్ గోపవరపు రాజ్యలక్ష్మి పూర్ణచంద్రరావు, 8వ వార్డ్ కౌన్సిలర్ సోమ శేషాద్రి, చేనేత సొసైటీ అధ్యక్షులు అవ్వారు ఆదినారాయణ బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దోమల పుల్లయ్య వీవర్స్ ఫెడరేషన్ సభ్యులు గుద్దేటి శ్రీనివాసరావు, భువనగిరి ఆంజనేయులు, అనుముల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెరిగిన విద్యుత్ ధరలపై టీడీపీ నేతల నిరసన

విశాలాంధ్ర-గిద్దలూరు : తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ ధరలు, కరెంట్ కోతలను వ్యతిరేకిస్తూ పట్టణంలో ఒంగోలు రోడ్డులోని విద్యుత్ కేంద్రం వద్ద మంగళవారం పట్టణ తెలుగుదేశం పార్టీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి విద్యుత్ చార్జీలను వందరెట్లు పెంచి, పేద బడుగు బలహీన వర్గాల పై,ఆర్థికంగా భారం మోపుతూ పాలన కొనసాగిస్తున్నాడని, అదే విధంగా విద్యుత్ కోతలతో ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్నారని వైసీపీ పాలనలో రాష్టంలో సంక్షోభం తప్ప సంక్షేమం లేదని, ఈ అసమర్ధ ప్రభుత్వానికి ప్రజలు రాబోవు ఎన్నికల్లో తగిన బుద్ధి చెపుతారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షేక్ పెద్దమస్తాన్, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు షేక్ అహమ్మద్ బాషా,ఎస్సి సెల్ అధ్యక్షులు గుర్రం దానియేలు, పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షులు పానుగంటి ఇజ్రాయేలు,రైతు నాయకులు ఎలిశెట్టి వెంకటప్ప, అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, కరిపిరెడ్డి శివా రెడ్డి,బీసి నాయకులు పందిళ్ళపల్లి శ్రీనివాసులు,వడ్లమాను సుబ్బారాయుడు, గులాం గోవింద్, దూదేకుల సయ్యద్మియా, చిలకల రమణ, గువ్వల రంగనాయకులు, గౌడ్, షేక్ నాయబ్, రామిరెడ్డి సురేష్ రెడ్డి, మూల వెంకట రామిరెడ్డి, దూదేకుల దస్తగిరి, గర్రె సాయినాథ్, ఎంవి సాయి, గోళ్ళ విషు పాల్గొన్నారు.

బత్తాయిలో వేరు కుళ్లు తెగులు- నివారణ చర్యలు

విశాలాంధ్ర-తాళ్లూరు : బత్తాయిలో వేరుకుళ్ళు తెగులు వ్యాపించడం వల్ల దిగుబడి తగ్గి రైతులకు నష్టం ఏర్పడే అవకాశం ఉందని దీని నివారణ చర్యలు పాటించడం వల్ల లాభాలు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని రామభద్రాపురం, నాగం బొట్లవారిపాలెం గ్రామాలలో క్షేత్ర పర్యటన సందర్భంగా ఆయన బత్తాయి తోటలను పరిశీలించారు. రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మండలంలో 2000 ఎకరాలకు పైగా బత్తాయి సాగు జరుగుతుందని, వేసవికాలంలో బత్తాయి చెట్లకు సాధారణంగా వేరుకుళ్లు తెగులు వ్యాపించే అవకాశం ఉందని దీని నివారణ చేపట్టినట్లయితే దీని నుండి ఉపశమనం పొంది మంచి బత్తాయి దిగుబడి సాధించవచ్చు అని ఆయన తెలిపారు. నివారణ చర్యలో భాగంగా వ్యవసాయ వ్యర్థాలను ఉపయోగించి వేరు కుళ్ళు తెగులు నివారణ పొందవచ్చని ఆయన సూచిం చారు. చెట్ల ఆకులను, ఎరువులను కలిపి చెట్ల మొదళ్లలో వేయాలని ఆయన తెలిపారు. దీనివల్ల ఆకులు వ్యర్థాలు కుళ్ళి సూక్ష్మజీవులు నశిస్తాయని ఆయన సూచించారు. అదేవిధంగా సింగిల్ సూపర్ ఫాస్పేట్‌ను చెట్ల మొదళ్లలో ఉపయోగించి చెట్ల ఆకులను కుళ్ళిపోయేటట్లు చేయడం ద్వారా పచ్చి రొట్టెను ఏర్పాటు చేసుకొని కొంతవరకు సూక్ష్మజీవులు నశిస్తాయని ఆయన సూచించారు. దీనితో పాటు మరికొన్ని నివారణ చర్యలను రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు డి శ్రీను, రైతులు పాల్గొన్నారు.

కరాటే విద్యార్థినికి కరాటే కిట్‌ను అందజేసిన డాక్టర్ మొర్రి పిచ్చయ్య

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న వై తేజస్విని పేద కరాటే విద్యార్థినికి రాచర్ల మండలంలోని యడవల్లి గ్రామానికి చెందిన యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య మంగళవారం కరాటే కిట్టును అందజేశారు. తన సొంత ఆర్థిక నిధులు సమకూర్చి అమ్మాయి కరాటే విద్యలో బాగా రాణించడానికి అవసరమైన కరాటే కిట్‌ను కరాటే మాస్టర్ భూతరాజు శ్రీనివాసులు సమక్షంలో అందజేయడం జరిగింది. దాత మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ కరాటే మాస్టర్ అభ్యర్థన మేరకు, క్రీడాకారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తాను ఈ కిట్‌ను పేద విద్యార్థునికి అందజేశానని తెలియజేశారు. కరాటే విద్య ద్వారా గిద్దలూరు పట్టణానికి, పరిసర ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరాటే విద్య నేర్చుకుంటున్నటువంటి విద్యార్థులు, కరాటే మాస్టర్ పాల్గొని దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సహాయకులు క్షేత్రస్థాయిలో పనిచేయాలి

పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కె.బేబీరాణి

విశాలాంధ్ర-ఒంగోలు : పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న సహాయకులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ప్రకాశం జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కె.బేబీరాణీ కోరారు.స్థానిక అంబేద్కర్ భవనం నందు ప్రకాశం జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పశుసంవర్ధక శాఖ సహాయకుల సమీక్ష సమావేశ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ బేబీ రాణి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 433 మంది పశు సంవర్ధక శాఖ సహాయకులుగా పనిచేస్తున్నారని తెలిపారు. వారిలో 45 మంది మినహా మిగిలిన వారందరూ కూడా ప్రొబిషన్ కాలాన్ని పూర్తి చేసుకున్నారని తెలిపారు. పశుసంవర్ధక శాఖ సహాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించినా కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రధానంగా జగనన్న పాలు వెల్లువ, పశువులకు భీమా, టీకాలు వంటి వాటిపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.ప్రభుత్వ కార్యక్రమాల పట్ల పూర్తి బాధ్యతతో సిబ్బంది వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈవో డిఎల్‌డిఎ డాక్టర్ షేక్. కలేషా,డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రమేష్ బాబు,డాక్టర్ వెంకట రామిరెడ్డి,డాక్టర్ పులి వంశీ,కార్యాలయ పరిపాలన అధికారి రోజ్ కుమార్ తోపాటు పశు సంవర్ధక శాఖ సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

60కి పైగా నగరాల్లో విస్తరిస్తున్న అమెజాన్ ఫ్రెష్

- రూ.249లకు ఎగువ విలువ కలిగిన అన్ని ఆర్డర్లపై ఉచిత షిప్పింగ్
- అన్ని కిరాణా అవసరాలపై సూపర్ వాల్యూ ఆఫర్లు

విశాలాంధ్ర-ఒంగోలు :
అమెజాన్ ఇండియా భారతదేశవ్యాప్తంగా 60కి పైగా నగరాలకు తన పూర్తి బాస్కెట్ గ్రోసరీ సేవ అయిన అమెజాన్ ఫ్రెష్‌ను విస్తరింపజేస్తున్నట్లు ప్రకటించింది. అమెజాన్ ఫ్రెష్ యాప్-ఇన్-యాప్ అనుభవం - పండ్లు, కూరగాయలు, శీతల ఉత్పత్తులు, సౌందర్య, శిశు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు, పెంపుడు జంతువులకు ఉత్పత్తులతో సహా ఇతర రోజువారి కిరాణా సామాగ్రులుతో సహా విస్తృత శ్రేణి గ్రోసరీ ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకువస్తుంది. ఈ నగరాల్లోని కస్టమర్లు అన్ని గ్రోసరీ ఉత్పత్తులపై ఆకర్షణీయమైన వారాంతపు సేల్, ప్రతి నెల 1 నుండ 7వ తేదీ వరకు సూపర్ వాల్యూ దేస్, తమకు కావలసిన టైమ్ స్లాట్‌లో డెలివరీని పొందే సౌకర్యం ద్వారా వాల్యూ ఆఫర్లను పొంది ఆనందించగలుగుతారు. అమెజాన్ ఫ్రెష్ హెడ్ శ్రీకాంత్ శ్రీరామ్ మాట్లాడుతూ "అమెజాన్ ఫ్రెష్, కస్టమర్లకు విస్తృతమైన శ్రేణిని, సాటిలేని విలువను, సౌకర్యాన్ని అందించే వన్ స్టాప్ ఆన్లైన్ డెస్టినేషన్. మా కస్టమర్లకు సేవలు అందించేందుకు మేము నిబద్ధులమైన ఉన్నాము. అంతే కాక, 'ప్రతిరోజు', 'ప్రతీది' అందించే స్టోర్ కావాలన్న సంకల్పం మాకు స్ఫూర్తిని ఇస్తూంటుంది. మామిడిపండ్ల వంటి సీజనల్ ఉత్పత్తులకు మరియు ఈ సీజన్‌లో వేసవికి కావలసిన ఉత్పత్తులకు మంచి డిమాండు ఉండటం మేము గమనిం చాము. దేశవ్యాప్తంగా మా వినియోగదారులకు అత్యుత్తమమైన ఆన్లైన్ షాపింగ్ అనుభవాన్ని కల్పించటం పై మేము మా దృష్టిని నిగిడ్చి ఉంచటం కొనసాగిస్తామన్నారు. అమెజాన్ ఇన్ ఆఫర్ చేస్తోంది ఫ్రీ షిప్పింగ్, అనగా రూ. 249 కన్నా ఎగువ విలువ కలిగిన ఆర్డర్లపై లిఉచిత డెలివరీ. నెలకు సరిపడ సామాన్లను తీసుకోవాలని కోరుకున్నప్పుడు మరింత ఎక్కువ సొమ్ము ఆదా చేసుకునేందుకు కస్టమర్లకు సహాయపడే సూపర్ సేవర్ డీల్సుతో వారు మరింత లబ్ధిని పొందగలుగుతారు. గొప్ప ఆదా, విస్తృతశ్రేణి ఉత్పత్తులు, వేగవంతమైన మరియు సౌకర్యవంతమైన డెలివరీ ఆప్షన్లు ఒక సింగిల్ ఆన్లైన్ డెస్టినేషన్‌లో అందించటం మాత్రమే కాక, అమెజాన్ ఫ్రెష్ ఒక సరళమైన షాపింగ్ అనుభవాన్ని, గ్రోసరీల కోసం ప్రత్యేకించిన యాప్-ఇన్-యాప్, మరియు సౌకర్యవంతమైన వ్యక్తిగతీకరిం చిన విడ్జెట్లు, మరలా కొనే ఆప్షన్లు మరియు తరచుగా కొనే వస్తువులను చెకౌఅవుట్ సమయంలో మరిచి పోకుండా రిమైండర్‌ల సౌకర్యం అందిస్తుంది. నావిగేషన్ పట్ల కస్టమర్లు ముచ్చటపడతారు. ఇటీవల మేము విడుదల చేసిన పలు ఇతివృత్తాల కథలు, మ్యాంగో ఫీస్టా, వేసవి అవసరాల స్టోర్, స్నాక్ అండ్ ట్రీమ్ స్టోర్ వంటి ఈవెంట్లు, కస్టమర్లకు మా యావత్తు ఉత్పత్తుల శ్రేణి నుండి ఉత్తమమైన విలువను, అధిక-నాణ్యత కలిగిన కిరాణా సామాగ్రులను ఆఫర్ చేస్తామన్నారు.